క్లుప్తంగా

ఎంపీ నిధులతో గ్రామాల్లో బోర్లు



బెన్నవరంలో బోరు నిర్మిస్తున్న దృశ్యం

చింతపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో అరుకు ఎంపీ గొడ్డేటి మాధవి నిధులతో తాగు నీటి బోర్ల నిర్మాణం చురుగ్గా జరుగుతుంది. పలు గ్రామాల్లో బోర్ల నిర్మాణ పనులను మాజీ సర్పంచ్ బోయిన సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రారంభించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో 25 బోర్లు నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే పలు గ్రామాల్లో బోర్లు నిర్మించామన్నారు. అన్నవరం సర్పంచ్ సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన కార్మికులకు ఆర్థిక సాయం



గాయపడిన భవన నిర్మాణ కార్మికునికి నగదు సాయమందిస్తున్న దృశ్యం

అడ్డతీగల: వివిధ ప్రమాదాల్లో గాయపడిన ఇద్దరు భవన నిర్మాణ కార్మికులకు స్థానిక వినాయక తాపీ పనివారల సంక్షేమ సంఘం తరపున ఆదివారం ఆర్థిక సాయమందించారు. పని చేస్తూ గాయపడిన బెల్లం సూరిబాబు, రోడ్డు ప్రమాదంలో గాయపడిన బట్ట శ్రీను తదితరులకు నగదును అందజేశారు. సూరిబాబుకి రూ.2 వేలు, శ్రీనుకి రూ.1 వెయ్యి నగదుని సంఘం సభ్యులు ఇచ్చారు. సంఘం ప్రతినిధులు పెంటారావు, ఉపాధ్యక్షుడు ఆదినారాయణ, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐగా రామకృష్ణ బాధ్యతల స్వీకరణ



చింతపల్లిరూరల్: మండలంలో అన్నవరం ఎస్ఐగా రామకృష్ణ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ఎస్ఐ పనిచేసి బదిలీపై అన్నవరం ఎస్ఐగా నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఇక్కడ ఇన్‌చార్జి ఎస్ఐగా రమణ విధులు నిర్వర్తించేవారు.

బస్‌షెల్టర్ పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న శివప్రసాద్, సర్పంచ్ తదితరులు

కొయ్యూరు: ఆడాకులలో అరకు ఎంపీ గొడ్డేటి మాధవి నిధులతో నిర్మాణం చేస్తున్న బస్‌షెల్టర్‌కు ఆదివారం సర్పంచ్ అప్పారావుతో కలిసి నేనుసైతం చారిటబల్ సంస్థ వ్యవస్థాపకులు కె.శివప్రసాద్ శంకుస్థాపన చేశారు. సమస్యపై తక్షణమే స్పందించి ఎంపీ నిధులు ఇవ్వడం ఆనందంగా ఉందని సర్పంచ్ అప్పారావు చెప్పారు. వైస్ సర్పంచ్ రాంబాబు, రమణ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ వేడుకలకు ఉపాధ్యాయులు



విజయవాడకు వెళ్తున్న ఉపాధ్యాయులు

అడ్డతీగల: విజయవాడలో జరుగుతున్న యూటీఎఫ్ 50 వసంతాల వేడుకలకు మండలం నుంచి పలువురు ఉపాధ్యాయులు ప్రత్యేక వాహనాల్లో ఆదివారం తరలివెళ్లారు. యూటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు దొరబాబు ఆధ్వర్యంలో 30 మందికి పైగా సభ్యులు వెళ్లారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో అనేక చారిత్రాత్మకమైన పోరాటాలు చేసిన యూటీఎఫ్ 50 వసంతాలు పూర్తిచేసుకున్న నేపథ్యంలో ఆ కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు అన్నారు.



అరకులోయ డిగ్రీ కళాశాలలో పరిసరాలు పరిశుభ్రం చేస్తున్న విద్యార్థులు



కాశీపట్నంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ శెట్టినీలవేణి, తదితరులు



దుంబ్రిగుడలో చెత్తను తొలగిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ తదితరులు



పెదబయలులో పారిశుధ్య పనులు చేసిన సీఆర్‌పీఎఫ్ పోలీసులు



జి.మాడుగులలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు, ఎంఈవో బాబూరావుపడాల్



జీకే వీధిలోని అవగాహన ర్యాలీలో పోలీసులు

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

- వాడవాడలా స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు
- జోరుగా పల్లెల్లో పారిశుధ్య పనులు
- తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, గ్రామవలంటీర్లు, విద్యార్థులు, గ్రామస్తులు

అరకులోయ రూరల్: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో రహదారుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు, వీధుల్లో చెత్తను తొలగించారు. అవగాహన ర్యాలీలు, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, కళాశాలల ప్రిన్సిపాళ్లు మాట్లాడుతూ పరిశుభ్రతతోనే ఆరోగ్యం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలు వారంలో ఒక్కరోజు డ్రైడే పాటించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కాచిచల్లార్చిన నీరు తాగాలని సూచించారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

అరకులోయలో మండల కేంద్రం ప్రభుత్వ మహిళ, బాలుర డిగ్రీ కళాశాలల్లో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు రామకృష్ణ, భరత్‌కుమార్ నాయక్, వైస్ ప్రిన్సిపాల్ చలపతిరావు, పీవోలు నాగబాబు, విజయలక్ష్మి, అధ్యాపకులు అనితకుమారి, గణేష్, గురువయ్య, సునిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. పెదలబుడు మేజర్ పంచాయతీలో ఈవో రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: కాశీపట్నం, అనంతగిరిలో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ శెట్టి నీలవేణి, జెడ్పీటీసీ సభ్యుడు గంగరాజు, సర్పంచ్‌లు రూతు, లక్ష్మి, కార్యదర్శులు బాలకృష్ణ, వరలక్ష్మి, నాగులు తదితరులు పాల్గొన్నారు.



హుకుంపేటలో పరిశుభ్రతపై మానవహారం

హుకుంపేట: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ, వైస్ సర్పంచ్ గోవింద్, ఈవోపీఆర్డీ అశోక్, నాయకులు అనిల్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. మత్స్యగుండంలో బీజేపీ నాయకులు, సర్పంచ్ శాంతికుమారి, కొండబాబు, పాత్రుడు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: అరకు సంతబయలులో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, ఎంపీటీసీ వరహాలమ్మ, సర్పంచ్ శారద, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిబి సాత్రు, నాయకులు నాగేశ్వరరావు, కృష్ణారావు, పంచాయితీ కార్యదర్శి వల్లిబాయ్ తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: సీతగుంట పంచాయతీ పెదబయలులో జరిగిన కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ పి.చరణ్‌రాజ్ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు నిర్వహించారు. మండలం కేంద్రంలో సర్పంచ్ మాధవరావు, ఎంపీటీసీ సభ్యుడు బొంజుబాబు తదితరులు పాల్గొన్నారు.



కొయ్యూరులో అవగాహన కల్పిస్తున్న ఎంపీపీ రమేష్ తదితరులు

జి.మాడుగుల: ఉవ్వాసింగి, సంగులోయ, కోరాపల్లి తదితర గ్రామాల్లోని వీది రోడ్లను శుభ్రపరిచారు. జి.మాడుగుల పుర వీధుల్లో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖరరావు, ఎంఈవో సిహెచ్ బాబూరావుపడాల్ తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ పోలీసులు, ఎంపీపీ బోయిన కుమారి, ఎస్ఐ అప్పలసూరి, ఈవోపీఆర్డీ పాపారావు, సర్పంచ్‌లు బుజ్జిబాబు, బొబ్బిలి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్,, సర్పంచ్ పీటా సింహాచలం, వైస్ ఎంపీపీ అంబటి నూకాలు, మండల పార్టీ .అధ్యక్షుడు జల్లి బాబులు, కృష్ణశేఖర్, చిన్నారావు, దిలీప్ ,లోవ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, మండల పార్టీ అధ్యక్షుడు రవి, ఎంపీటీసీ ధారలక్ష్మి,జయలక్ష్మి,స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా, వర్తక సంఘం నాయకుడు బేతాళుడు, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీలేరు: సీఆర్పీఎఫ్ బీ42 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ సురేష్ ఆధ్వర్యంలోని సీలేరులోని స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. జెన్‌కో ఎస్ఈ ప్రశాంత్‌కుమార్, ఎంపీటీసీ సాంబమూర్తి, సర్పంచ్ దుర్గ, ఉపసర్పంచ్ వల్లీప్రసాద్, వైద్యాధికారి శ్యామల తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: స్థానిక ఏరియా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ లక్ష్మీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లిలో పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న ప్రజాప్రతినిధులు



సీలేరులో స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న దృశ్యం

కూనవరం: చినార్కూర్‌లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ అభిరామ్, మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.రజిని,ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివశంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: జగ్గంపాలెంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ లీలావతి తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ డీ–42 అసిస్టెంట్ కమాండెంట్ ఎం.ఎల్.నాయుడు, ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, అడిషనల్ ఎస్ఐ కె.రాంబాబు, ఏఎస్ఐ సత్యనారాయణ, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ పురం : చినమట్టపల్లి పంచాయతీ పరిధి చింతరేగుబల్లిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పిట్టా రామారావు, వడ్డిగూడెంలో సర్పంచ్ సోడె నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



రంపచోడవరం ఏరియా ఆసుపత్రి ఆవరణను శుభ్రం చేస్తున్న వైద్యులు, సిబ్బంది



చినార్కూరులో తుప్పలు తొలగిస్తున్న సర్పంచ్ అభిరామ్ తదితరులు



జగ్గంపాలెంలో పారిశుధ్య పనులు చేస్తున్న స్థానికులు



వై.రామవరంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సీఆర్‌పీఎఫ్ పోలీసులు



ఇంతరేగుపల్లిలో శ్రమదానంతో రహదారిపైకి మట్టి పోస్తున్న సర్పంచ్ పిట్టా రామారావు

గ్రామాల్లో గణేష్ నిమజ్జనాలు



పాడేరులోని చాకలిపేటలోని గణనాథుని విగ్రహ ఊరేగింపు



సీతగుంటలో గణేష్ నిమజ్జనం ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్తులు



రాజవొమ్మంగిలో గణేష్ నిమజ్జనం ఊరేగింపులో మహిళలు

సాక్షి,పాడేరు/పెదబయలు/రాజవొమ్మంగి: ఏజెన్సీలో గణపతి విగ్రహాల నిమజ్జనం సందడి నెలకొంది. గ్రామాల్లో కొలువుదీరిన గణనాథుల భారీ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు. యువత, చిన్నారులు డ్యాన్సులతో, థింసా నృత్యాలతో సందడి చేశారు. అనంతరం సమీప గెడ్డలలో నిమజ్జనం చేశారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధనలు నిర్వహించారు. పాడేరులోని చాకలిపేట, జూనియర్ కాలేజీ వద్ద ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాల ఊరేగింపు వైభవంగా జరిగింది. పెదబయలు మండలంలోని సీతగుంటలో పది అడుగుల గణనాథుని విగ్రహాన్ని భారీగా ఊరేగించి, మత్స్యగెడ్డలో నిమజ్జనం చేశారు. రాజవొమ్మంగిలోని గాంధీ బొమ్మ సెంటర్‌లో కొలువుదీరిన వినాయక విగ్రహాన్ని ఊరేగించి, వట్టిగెడ్డ రిజర్వాయర్‌లో నిమజ్జనం చేశారు.

శభాష్ వలంటీర్

గంగవరం: మోహనపురం సచివాలయం పరిధిలో పంద్రప్రోలు పంచాయతీ బత్రిమామిడికి చెందిన తాము లక్ష్మీ కొద్ది రోజులుగా అనారోగ్యంతో అడ్డతీగల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రభుత్వం మంజూరుచేసిన పింఛన్‌ను గ్రామ వలంటీర్ బాలుదొర ఆస్పత్రికి వెళ్లి ఆమెకు అందజేశారు. ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ వలంటీర్ బాలుదొర సేవలను పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, వెల్ఫేర్ అసిస్టెంట్ రాజభూషణ్ తదితరులు అభినందించారు.

అనంతగిరి: మండలంలోని 6,268 పింఛన్లకుగాను, ఆదివారం సాయంత్రానికి నాటికి 3085 పింఛన్లు పంపిణీ చేశారు. 49శాతం పంపిణీ చేసినట్టు ఎంపీడీవో కుమార్ తెలిపారు.



అడ్డతీగల ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మీకి పింఛన్ అందిస్తున్న గ్రామ వలంటీర్ బాలుదొర

వంట్లమామిడిలో రోడ్డు ఆక్రమించి వ్యాపారాలు



సంత సందర్భంగా రోడ్డును ఆక్రమించి ఏర్పాటుచేసిన దుకాణాలు

సాక్షి,పాడేరు: మైదాన ప్రాంతాలకు వెళ్లే ప్రధాన ఆర్ అండ్‌బీ రోడ్డులోనే వంట్లమామిడి వద్ద సంత దుకాణాలు ఏర్పాటుతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ దారిలో పాడేరు నుంచి మైదాన ప్రాంతాలకు వాహనాల రాకపోకలు అధికంగా ఉంటాయి. ఆదివారం రోజున పర్యాటకుల వాహనాలు మరింత ఎక్కువగా రాకపోకలు సాగుతుంటాయి. ఈ పరిస్థితుల్లో సంత వ్యాపారులు మాత్రం తమ దుకాణాలను రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేస్తుండడంతో ప్రమాదకర పరిస్థితుల నెలకొన్నాయి. ఏమాత్రం వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలకు గురైన ఏకంగా దుకాణాల మీదుగా దూసుకుపోయే ప్రమాదం ఉందని పలువురు చెబుతున్నారు. ఇప్పటికైనా పోలీసు, ఆర్అండ్‌బీ అధికారులు సంతరోజున వంట్లమామిడిలో రోడ్డుపై దుకాణాలు తొలగించాలని వాహనచోదకులు కోరుతున్నారు.

జోన్-1లో ఏఎస్ఆర్ జిల్లాను కొనసాగించాలి

ఎంవీపీ కాలనీ: రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు జిల్లా(ఏఎస్ఆర్)ను జోన్–1లోనే కొనసాగించాలని గిరిజాగృతి నేతలు డిమాండ్ చేశారు. ఎంవీపీ కాలనీలోని గిరిజన భవనంలో జరిగిన సమావేశంలో గిరిజాగృతి అసోసియేషన్ అధ్యక్షుడు మోరి సింహాచలం మాట్లాడారు. ఏఎస్ఆర్ జిల్లాను జోన్–1లో ఉంచితేనే గిరిజనుల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. లేకుంటే విద్యార్థులు, ఉద్యోగులతో పాటు స్థానిక ప్రజలు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. జిల్లా గిరిజన ఐక్య వేదిక అధ్యక్షుడు లకే చిట్టిబాబు, బహుజన టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన



డిజిటల్ సర్వీస్‌లకు క్యూఆర్ కోడ్స్ పంపిణీ చేస్తున్న ఎంపీడీవో చంద్రశేఖరరావు, తహసీల్దార్ అప్పలస్వామి

జి.మాడుగుల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులు, డాక్టర్లతో ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు, తహసీల్దార్ కె.అప్పలస్వామి సమావేశం నిర్వహించారు. గ్రామ సచివాలయాల్లో అక్టోబర్ 1 నుంచి డిజిటల్ సర్వీసులకు క్యూఆర్ కోడ్ ద్వారా ఈ సర్వీస్ సేవలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. క్యూఆర్ కోడ్స్ అన్ని గ్రామ సచివాలయాలకు పంపిణీ చేస్తున్నామన్నారు. ఎంఈవో బాబూరావుపడాల్, వైద్యాధికారులు శశికాంత్, విగ్నేష్ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం



ఎంపీపీ ఉషారాణి

అరకులోయ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఉషారాణి చెప్పారు. ఆమె ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రజారోగ్యమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు.

ఏటీడబ్ల్యూవో అభినందనలు

గంగవరం : స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో అభ్యసిస్తున్న ఏడుగురు విద్యార్థినులు రాష్ట్ర స్థాయి వాలీబాల్, త్రోబాల్ పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని ఏటీడబ్ల్యూవో ఎం.హాసిని అభినందించారు. ఆమె ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఆశ్రమ బాలికోన్నత పాఠశాల బాలికలు జిల్లా , రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడంలో పీడీ నాగమణి, పీఈటీ పద్మావతి చేస్తున్న కృషిని అభినందించారు.

నేడు గాంధీ జయంతి వేడుకలు

అనంతగిరి: అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు మండలంలోని శివలింగపురం గ్రామంలోని సోమవారం గాంధీ జయంతిని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు రేగబోయిన స్వామి ఆదివారం తెలిపారు. కార్యకర్తలు, నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గంగవరం : గోకవరం ఎల్ఐసీ బ్రాంచి కార్యాలయం ఆవరణలో ఆల్ ఇండియా ఎల్ఐసీ ఏజెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఉదయం 9:30 గంటలకు గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, స్థానికులు తరలిరావాలని గోకవరం ఎల్ఐసీ ఏజెంట్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నూకరాజు, నాగరాజ ప్రకటనలో కోరారు.

భారీ అన్నసమారాధన



అన్నదానంలో భక్తులు

గంగవరం : స్థానిక రామాలయంలో గణపతి నవరాత్రులు ముగింపు సందర్భంగా ఆదివారం భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి ప్రసాదాన్ని స్వీకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాలకు సహకరించిన వారికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

96 శాతం ఈ-క్రాప్ నమోదు



వాతంగిలో ఈ-క్రాప్ నమోదు చేస్తున్న ఏఓ రమేష్‌నాయుడు

రాజవొమ్మంగి: మండల వ్యాప్తంగా గల 16 రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఆదివారం నాటికి 96శాతం ఈ–క్రాప్ నమోదు పూర్తయినట్టు మండల వ్యవసాయధికారి రమేష్‌నాయుడు చెప్పారు. మండల వ్యాప్తంగా మొత్తం 10,256 ఎకరాల్లో వివిధ పంటల సాగు అవుతుండగా, ఇప్పటి వరకు 9,848 ఎకరాల్లో ఈ–క్రాప్ బుకింగ్ పూర్తయిందన్నారు. ఖరీఫ్ వరి–4,700 ఎకరాల్లో సాగవుతుండగా, ఇప్పటికే 4,600 ఎకరాల్లో ఈ–క్రాప్ జరిగిందన్నారు. నూరు శాతం ఈ–క్రాప్ బుక్ నమోదైన గ్రామాల్లో అమీనాబాద్, బడదనాంపల్లి, చికిలింత, దూసరపాము, లబ్బర్తి, శరభవరం, తంటికొండ, వాతంగి ఉన్నాయన్నారు. మిగిలిన గ్రామాల్లో కూడా నూరుశాతం త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ–క్రాప్ నమోదు అనంతరం ఈకేవైసీ ప్రక్రియ కూడా రైతులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని ఏఓ రమేష్‌నాయుడు కోరారు.

150 మందికి వైద్య పరీక్షలు



రోగులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్యుడు

రంపచోడవరం: మండల కేంద్రంలో రాజమహేంద్రవరం రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల ఆధ్వర్యంలో ఆదివారం రంపచోడవరం రామకృష్ణ మిషన్ ఆస్పత్రిలో వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్, స్వామి వేద విద్యానందజీ మహరాజ్ రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. వైద్యులు టి.వి.సుబ్బారావు, భాస్కర్, రాయుడు శ్రీనివాస్, ఎస్.సంపత్ కుమార్ పాల్గొని సుమారు 150 మందికి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి రక్తపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. రామకృష్ణ మిషన్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్వామీజీ కోరారు. రోగులకు, సహాయకులకు అన్నదానం నిర్వహించినట్లు చెప్పారు.క్యాంప్ కో–ఆర్డినేటర్ శ్రీనివాస్, వలంటీర్లు గాధిరాజు వెంకటలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.